వేగుచుక్క

# యువతను సన్మార్గంలో నడిపేందుకే “ప్రీమియర్ లీగ్ క్రీడ పోటీలు”.

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.**

**పోలీస్ కమిషనరేట్, సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ర్యాలీ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

యువతను సన్మార్గంలో నడిపేందుకే ప్రీమియర్ లీగ్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడాలనీ ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్, సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ ర్యాలీ శనివారం ఉదయం జిల్లా క్రీడా అథారిటీ మైదానం నుండి పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించారు. ఈ లీగ్ ర్యాలీని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణమని, నిజామాబాద్ జిల్లా నుండి ఎంతోమంది క్రీడాకారులను దేశానికి అందించినటువంటి ఘనత జిల్లాకు ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ఈ ప్రీమియర్ లీగ్ లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్, యోగా మొదలగునటువంటి క్రీడలు నిర్వహిస్తున్నారని సాయి చైతన్య అన్నారు. ఇందులో అన్ని మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందని వివరించారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ కూడా డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు. యువతను సన్మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో యువతను ప్రోత్సహించే విధముగా ఈ యొక్క సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నరని, కోవిడ్ సమయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది చనిపోయారని, ప్రమాదాల వలన నిజామాబాద్ జిల్లాలో 2025 సంవత్సరంలో 300 మంది మరణించారని వివరించారు. ప్రధానముగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలన ఈ యొక్క ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారు క్షేమంగా తమ గమ్యానికి చేరుకుంటున్నారని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు.

**డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.**

యువత డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. ప్రతి ఒక్కరితో సే నోటు డ్రగ్స్, సే ఎస్ టూ స్పోర్ట్స్ అనే నినాదం చేయించడం జరిగింది. యువత మీదనే దేశ భవిష్యత్తు ఆధారాలు ఉంటుందని యువత సన్మార్గంలో నడిచినప్పుడే అది సాధ్యమవుతుందని అందుకే ఈ యొక్క సమ్మర్ క్యాంపు ద్వారా ఈ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశామని సీపీ వెల్లడించారు.. అనంతరం కాగడాతో క్రీడా ర్యాలీని ప్రారంభించి, క్రీడా ర్యాలీ పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి కోర్టు చౌరస్తా మున్సిపల్ కార్యాలయం, ఎన్టీఆర్ చౌరస్తా, పోలీస్ కార్యాలయం, విజయ్ థియేటర్, రైల్వే కమాన్, అయ్యప్ప దేవాలయం మీ–సేవ పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ బస్వా రెడ్డి, జనరల్ సెక్రెటరీ కవిత రెడ్డి,ద

స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కాకతీయ రజనీకాంత్, ట్రెజరర్ సంతోష్ వివిధ విభాగాల్లో జాయింట్ సెక్రటరీలు శిరీష్, పితాని, శివప్రసాద్, గణేష్ గుప్తా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, నిజామాబాద్ యువత, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# 20 నుంచి 28 వరకు “ఎన్.పి.ఎల్ 2026 స్పోర్ట్స్ మీట్”.



## 32 టీమ్స్ కు డ్రా సిస్టమ్ నిర్వహణ.

## గ్రూప్ ఏ లో 16 టీమ్స్ , గ్రూప్ బి లో 16 టీమ్స్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

ఈనెల 20 నుంచి 28 వరకు ఎన్ఎస్ సి, “ఎన్.పి.ఎల్ 2026 స్పోర్ట్స్ మీట్” కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ మరియు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసము 32 టీములు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ టీములకు సంబంధించినటువంటి డ్రా సిస్టం ఏ మరియు బి గ్రూపులుగా విడదీసి నిర్వహిస్తున్నారు. శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆధ్వర్యంలో డ్రా సిస్టం రూపంలో నిర్వహించారు.

గ్రూప్ ఏ : నందిపేట్ , విక్కీ XI , శివాజీ చత్రపతి , అహ్మదే పూర్ , స్కేల్పేట్ స్ట్రికెర్స్ , రుద్రూర్ , నవిపేట్ , రూరల్ , గరుడ బ్లాస్టర్స్ , దుబాయ్ పెర్ఫ్యూమ్స్ , సందీప్ , వాల్వో 11 స్టార్స్ , 7వ బెటాలియన్ , మోర్తాడ్ 11 , వర్ని వారియర్స్ , మోహన్ 11

గ్రూప్ బి : ముప్కాల్ , వేల్పూర్ , కమ్మర్పల్లి పిఎస్, నిజామాబాద్ మ్యాన్ పవర్ , టౌన్ 1 పిఎస్ , కొండాపూర్ , రైసింగ్ స్టార్స్ , బి.సి.సి ఇందల్వాయి, కోటగిరి , మినార్ XI , మాక్లూర్ , హ్యాపీనింగ్ XI , బోధన్ , నరేష్ XI , గజానంద్ స్ట్రైకర్స్ , గుండారం XI. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మరియు ఎన్ఎస్ సి చైర్మన్ సాయి చైతన్య , డీసీపీ బస్వా రెడ్డి , జనరల్ సెక్రెటరీ కవిత రెడ్డి , స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రజనీకాంత్, హితనీ, ట్రెజరర్ సంతోష్ మరియు స్పోర్ట్స్ కు సంబందించిన పి.ఈ.టీ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదు.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్కు భవిష్యత్తులో మహిళలే తగిన గుణపాఠం చెబుతారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందన్నారు. 2023లో ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతు పలికినట్టే పలికి ఇప్పుడు వ్యతిరేకించడం సమంజసం కాదన్నారు. డీఎంకే, సమాజ్ వాదీ పార్టీలు కూడా మహిళల పట్ల వారికున్న నైతికత బయటపడిందన్నారు. మహిళా శక్తి అంటూ చెప్పే కాంగ్రెస్ అవకాశం ఇవ్వాల్సిన సమయంలో వెనక్కి తగ్గిపోవడం సిగ్గుచేటన్నారు. మోడీ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో బీజేపీ ముందడుగు వేసింది అన్నారు. 60 ఏళ్లుగా కాంగ్రెస్ చేయని మహిళా బిల్లును ప్రవేశపెడితే ప్రతిపక్షాలు అడ్డుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు బొబ్బిలి సువర్ణ వేణు, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మల్కాయి మహేందర్, జ్యోతి మురళి మహిళా నాయకురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ రజనీకాంత్‌కు ఘనంగా సన్మానం.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తెలంగాణ విశ్వవిద్యాలయం నూతన పాలక మండలి సభ్యునిగా నియామకమైన కాకతీయ విద్యా సంస్థల అధినేత చెరుకూరి రజనీకాంత్ ను పలువురు సీనియర్ జర్నలిస్టు ఘనంగా సన్మానించారు. శనివారం మర్యాదపూర్వకంగా రజనీకాంత్ ను కలిసిన జర్నలిస్టులు పలు అంశాలపై చర్చించారు. రాబోయే కాలంలో తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పాలకమండలి సమావేశాల్లో చర్చించి, యూనివర్సిటీ అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని, యూనివర్సిటీలో గతంలో వచ్చిన పలు ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీ పాలక మండలి సభ్యునిగా రజనీకాంత్ నియమకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి సలహాలను పాటిస్తూ, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బైరా శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కుంచె వెంకటేష్, గంగాదాస్ ,సాయి ప్రసాద్ గంగారెడ్డి, చట్టం ప్రసాద్, సంజీవ రెడ్డి, కాకతీయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

